తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
27 జనవరి 2026
పేజీలు : 13
Follow :







# ఘనంగా గణతంత్ర దినోత్సవం



మెదక్, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల్లో సోమ వారం ఘనంగా గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. మెదక్ కవల గ్రౌండ్, మహబూబ్ నగర్ కొత్త జాతీయ హైవే మైదానాల్లో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు పతాక ఆవిష్కరణలు చేశారు. గౌరవ సత్కారాలు, మహిళా పోలీసు స్క్వాడ్‌లకు పురస్కా రాలు ప్రదేశించారు. మెదక్‌లో జాతీయ సంగీతంతో ప్రారంభమైన వేడుకల్లో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, పోలీసు బృందాలు పాల్గొన్నాయి. జిల్లా కలెక్టర్ "రాజ్యాంగం మన ప్రజాస్వామ్య పునాది" అని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత ప్రోగ్రాములకు ప్రత్యేక పురస్కారాలు ఇచ్చారు. మహ బూబ్ నగర్‌లో ఉత్సవాలు మహబూబ్ నగర్‌లో కలెక్టర్ నేతృత్వంలో పరేడ్‌లో స్కౌట్స్, గైడ్స్ బృందాలు గుర్తింపులు చూపాయి. సాంస్కృతిక కార్యక్రమాలతో ముగించాయి. లోపలి పేజీల్లో..







## నాగులకుంట పునర్జీవ పనులకు శంకుస్థాపన

పెబ్బేరు జనవరి 26 (జనం సాక్షి)
పెబ్బేరు మున్సిపాలిటీ 11 వ వార్డు లో గల నాగులకుంటలో అమృత్ స్కీం 2.0 ద్వారా రూ. 3 కోట్ల 14 లక్షల 60 వేల రూపాయలతో చేపట్టిన పునర్జీవ పనులకు సోమవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు. దినదిన అభివృద్ధి చెందుతున్న పెబ్బేరు పట్టణంలోని మురికి ఈ కుంటలోకి చేరి గుంట పూర్తిగా కనిష్టమైపోయింది. పట్టణ ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక నిధులు కేటాయించి పనులు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మిగతా 6లో..



## చేర్యాల మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- హాజరైన ఎంపీ చామల, ఎంఎల్ఏ పల్లా**

**చేర్యాల జనవరి 26, (జనంసాక్షి) :** గణతంత్ర దినోత్సవం రోజు చేర్యాల మున్సిపాలిటీలో భువగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చేర్యాల మున్సిపాలిటీలో 15 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన,అమృత్ పథకంలో భాగంగా 3కోట్ల వ్యయంతో చేర్యాల పెద్ద చెరువు కట్ట సుందరీకరణ నిమిత్తం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ జెండావిష్కరణలో అపశృతి



**ఒకరికి గాయాలు**

**మంత్రి వాకిటి శ్రీహరికి తప్పిన ప్రమాదం**

**మక్తల్ :** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో అపశృతి చోటు చేసుకుంది. మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జండా కట్టె విరిగిపడింది. ఈ సంఘటనలో రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి తృటితో పెను ప్రమాదం తప్పింది. ఆ వెంటనే విరిగిపడ్డ జెండా కట్టెను అలాగే పైకి అందించగా కార్యాలయ సిబ్బంది విరిగి జెండా కట్టెకు జెండా ఉన్న మిగతా కట్టెను తాడుతో కట్టి వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యంతో ఈ ఘటన జరిగినట్లు తెలు స్తోంది. గత ఎన్నో సంవత్సరాలుగా ఆ దిమ్మె ఎండకు ఎండుతూ వానకు నానుతూ లోపలే పుచ్చుపట్టి ఇవాళ జెండా ఎగరేస్తున్న సమయ ంలో విరిగి పడింది. కనీసం జెండా కట్టను చూడకుండా అధికారులు రిపబ్లిక్ డే సందర్భంగా హడావుడిగి జెండా ఏర్పాట్లును చేశారు.



## మున్సిపల్ ఎన్నికల్లో భారాసదే గెలుపు

**- మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం**

తూప్రాన్ జనవరి 26 ( జనం సాక్షి):
రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారాస మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని చైర్మన్ పీఠాలను గెలవడం ఖాయమని మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. సోమవారం సిద్దిపేట క్యాంపు ఆఫీస్‌లో తూప్రాన్ 5 16వ వార్డులకు చెందిన యువకులు లోపలి పేజీల్లో..

## రూ 3.80 కోట్లతో ఆర్ అండ్ బి అతిథి గృహం నిర్మాణం

- **అతిథి గృహ నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి హామీ**
- **టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

సదాశివపేట జనవరి 26(జనం సాక్షి)
సదాశివపేట ఆర్ అండ్ బి అతిథి గృహ నూతన భవన నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చినట్లు మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లో మంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. సదాశివపేటలో చాలా కాలం క్రితం నిర్మించిన అతిథి గృహం శిథిలావస్థకు చేరుకుందని, నూతన భవన నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరినట్లు పేర్కొన్నారు. ఆర్ అండ్ బి, అతిథి గృహ నిర్మాణానికి రూ 3.80 కోట్లు మంజూరుకు మంత్రి అంగీకారం తెలిపి, ఆర్ అండ్ బి



ఉన్నతాధికారులకు నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో







నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి): నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

**జాతీయ పతాకావిష్కరణ చేసిన మంత్రి జూపల్లి**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**
**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో జనవరి 26 జనంసాక్షి :** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే,కాకుండా, ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య,








వైద్యం అందించి వారి ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన**
**అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య**



**వనపర్తి బ్యూరో జనవరి 26 జనంసాక్షి**

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ఆవరణలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ముందుగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించిన అదనపు కలెక్టర్ రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్, జాతి పిత మహాత్మాగాంధీ చిత్ర పటాలకు పూల నివాళులు అర్పించిన ,స్నాంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి ఫోటో సెషన్ లో పాల్గొ న్నారు. జిల్లా అధికారులు, ఐ.డి. ఒ.సి సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఖిల్లా జర్నలిస్టులు ఐక్యతకు నిదర్శనం**
**– టీయూ డబ్ల్యూ జె (ఐ జె యూ)వనపర్తి జిల్లా**
**అధ్యక్షుడు డి. మాధవరావు**

**ఖిల్లా ఘనపురం, 26,జనవరి (జనం సాక్షి):** ఖిల్లా ఘనపురం మండల జర్నలిస్టులు ఐక్యతకు నిదర్శనం అని టీయూ డబ్ల్యూ జె (ఐజెయూ)వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు అన్నారు. గణపురం మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవశీ సందర్భంగా మండల





అధ్యక్షుడు కృష్ణయ్య జెండా ఆవిష్కరించారు.

**గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, జనవరి 26 (జనంసాక్షి):** జడ్చర్ల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక తిరుగులేని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జెండాను ఆవిష్కరించారు.



**మహమ్మదాబాద్ జనవరి 26 జనంసాక్షి :** గణతంత్ర దినోత్సవాలు పురస్కరించుకొని మహమ్మదాబాద్ మండలంలోని, ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలో తాసిల్దార్ కార్యాలయంపె పోలీస్ స్టేషన్లో,ఎంపీడీవో, కార్యాల యాలపై రెపరెపలాడుతున్న మువ్వన్నెల జెండాను అధికారులు ఎగరవేశారు. తాసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి, మహమ్మదాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి,ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఏవో నరేందర్,సర్పంచ్ రామ్ లాల్,ఉప సర్పంచ్ పవన్ కుమార్,వేణుగౌడ్,సర్వేర్ గోపాల్, పాల్గొన్నారు.

**ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**



**ఊర్కొండ జనవరి 26,(జనం సాక్షి) :** మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



మండల కేంద్రంలోనీ రెవెన్యూ కార్యాల యంలో తహసిల్దార్ యూసుఫ్ అలీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణయ్య, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కృష్ణదేవ వివిధ కార్యాలయాలలో ఆయా అధికారులు, మండలంలోని గ్రామపంచాయతీలలో గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, ఆయా పాఠశాలలలో ప్రధాన ఉపా ధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు : జిల్లా ఎస్పీ**

**వనపర్తి బ్యూరో జనవరి 26 జనంసాక్షి**

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి,



జాతీయ పతాకాన్ని ఎగరవేసి పోలీసు అధికా రులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. పోలీసు అధికారులకు సిబ్బందకి, ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసుఉద్యోగం రావడం అదృష్టంగా భావించి సక్రమంగా విధులు నిర్వహించి, ప్రజల ఆదరాభిమా నాలు పొందాలని సూచించారు.

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు**



**వనపర్తి బ్యూరో జనవరి 26 జనంసాక్షి**

దేశ రాజ్యాంగం, దేశ ప్రజాస్వామ్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

**జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి సింగిరెడ్డి**
**నిరంజన్ రెడ్డి**



**వనపర్తి బ్యూరో జనవరి 26 జనంసాక్షి**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.

**ఏబీవీపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**



వనపర్తి జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని దేశభక్తి నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.

**భారత లౌకిక రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి : రమేష్**

**వనపర్తి బ్యూరో జనవరి 26 జనంసాక్షి :** భారత లౌకిక రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. వనపర్తి సిపిఐ ఆఫీస్ వద్ద జిల్లా కార్యవర్గ సభ్యురాలు, మాజీ సర్పంచ్ కళావతమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



# ఉత్తమ సేవలకు పురస్కారాలు



**ఎంపీడీవో కృష్ణయ్యకు ఉత్తమ సేవా పురస్కారం**

ఊర్కొండ జనవరి 26, ( జనం సాక్షి)

మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను మండల ఎంపీడీవో కృష్ణయ్యను గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపి డీవోగా పురస్కారం స్వీకరించారు. సందర్భ ంగా ఎంపీడీవో కృష్ణయ్య మాట్లాడుతూ ఊర్కొండ మం డలం యందు సేవ చేసేందుకు నాకు అవ కాశం కల్పించిన జిల్లా కలెక్టర్ కి, జడ్చర్ల ఎమ్మెల్యే కి, ఇతర జిల్లా యంత్రాంగానికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. మండలానికి వచ్చిన ప్పటి నుండి నాకు అన్ని రకాలుగా సహకరి స్తున్న మా కార్యాలయ సిబ్బంది, గ్రామ స్థాయిలో నేను కోరిన సమాచారం అడిగిన వెంటనే ఇచ్చిన అందరు పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, అన్ని శాఖల గ్రామ, మండల స్థాయి అధికారులకు, ఏ గ్రామానికి వెళ్లినా సాదరంగా స్పందించిన ప్రజా ప్రతినిధులు, ప్రజలు, నాకు అన్ని విధాలుగా సహకరించిన నా శ్రేయోభి లాషులకు, నేను క్షేత్రస్థాయిలో చేసే ప్రతి పనిని ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసిన పత్రిక, మీడియా సోదరులకు ధన్యవాదములు తెలిపారు. నాకు లభించిన ఈ అవార్డు అందరికీ దక్కినట్లేనని, ఇక ముందు కూడ ఇలాంటి సహకారం అందిస్తారని అవార్డు అందరికీ అంకితం చేస్తున్నానని ఎంపీడీఓ కృష్ణయ్య తెలియజేశారు.

**జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులు**

**- అందుకున్న ఎంఈఓ అమీర్ పాషా, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఖాజా**

మానవపాడు, జనవరి 26 (జనం సాక్షి)




77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, జిల్లా కలెక్టర్ బి యం సంతోష్ చేతుల మీదుగా జిల్లా స్థాయి నందు ఉత్తమ కామెండేషన్స్ అవార్డ్స్?ను ఇటిక్యాల మండల విద్యాశాఖ అధికారి జే అమీర్ పాషా, మండల ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్ ఎండీ ఖాజా, వేరు వేరుగా సోమవారం అందుకు న్నారు. తమ విధుల్లో నిబద్ధతతో, సమర్థతతో సేవలందించినందుకు వీరిని జిల్లా యంత్రాంగం అభినందించింది. ఈ సందర్భంగా పలువురు అధికా రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు. వారి సేవలు మరింత ఉన్నతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

**జిల్లాస్థాయి ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ కుమార్**

**మానవపాడు జనవరి 26 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా గణతంత్ర దినోత్సవ సందర్భంగా..ఉత్తమ సేవ అవార్డు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గద్వాల్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్, డిఆర్డిఓ అండ్ అడిషనల్ కలెక్టర్ నర్సింగ్ రావు చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న ఉండవెల్లి ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ హెచ్ విజయ్ కుమార్, ఈ సందర్భంగా తమ వీధుల్లో నిబద్ధతతో, సమర్థతతో సేవలందించినందుకు గాను, మండలాధికారులతోపాటు జిల్లా యంత్రా ంగం ప్రతేకంగా అభినందించింది. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.



**ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీవో శ్రీనివాస్**



వీపనగండ్ల, జనవరి 26 (జనం సాక్షి)

వీపనగండ్ల మండల కేంద్రంలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు ఉత్తమ ఎంపీడీవోగా కలెక్టర్ నుండి అవార్డు అందుకు న్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలో అత్యుత్తమ సేవలు అందించినందుకు మండల ఎంపీడీవో అధికారి శ్రీనివాస్ ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని ఎంపీడీవో అన్నారు.

**ఉత్తమ తహసీల్దార్ మురళీ గౌడ్‌కు పురస్కారం**



పెబ్బేరు జనవరి 26 (జనం సాక్షి)

పెబ్బేరు తహసీల్దార్? మురళీ గౌడ్ కి ఉత్తమ తహసీల్దార్‌గా పురస్కారం అందుకున్నారు. ఉద్యోగ నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందజేసి నందుకు రిపబ్లిక్ గణతంత్ర దినోత్సవంలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవంలో భాగంగా సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు .తాసిల్దార్ కు ఉత్తమ పురస్కారం రావడం పట్ల ఉద్యోగులు, ప్రజా ప్రతి నిధులు రాజకీయ నాయకులు హర్షం తెలిపారు.

**ఉత్తమ అవార్డ్‌ను అందుకున్న టెక్నికల్ అసిస్టెంట్**

నాగల్గిద్ద జనవరి 26 (జనం సాక్షి)

నాగల్గిద్ద మండలంలో ఈ జి ఎస్ టెక్నికల్ అసిస్టెంట్ జట్ల సుధాకర్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. గత కొంత కాలం నుంచి మండలంలో ఉపాధి హామీ పనులను సవ్యంగా కొనసాగించి,అభివృద్ధికి కృషి చేసిన జట్ల సుధాకర్ కు ఉత్తమ టెక్నికల్ అసిస్టెంట్ గా జిల్లా అధికారులు గుర్తించారు.దాంతో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సంగారెడ్డిలో కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.




**సీనియర్ అసిస్టెంట్ కరీంకు ఉత్తమ పురస్కారం**



మల్దకల్ జనవరి 26(జనంసాక్షి)

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగులంబ జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ చేతుల మీదుగా మల్దకల్ తాసిల్దార్ కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్ కరీం ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండలంలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవిన్యూ పరంగా,ప్రభుత్వం నుంచి పథకాలు రైతులకు అందించి వారికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండటం వల్ల ప్రభుత్వం గుర్తించి పురస్కార పత్రాన్ని అందించందన్నారు.జిల్లా కలెక్టర్ చేతుల మీద పురస్కార పత్రం అందుకోవడం చాలా అదృష్ట మన్నారు. మండలంలోని రైతులకు మరింత సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఉత్తమ అవార్డు రావడం పట్ల రెవెన్యూ కార్యాల సిబ్బంది తదితరులు హర్షం చేశారు

**ఉత్తమ మధ్యాహ్నం భోజనం ఏజెన్సీకి ప్రశంస పత్రం అందుకున్న మహిళ**



మల్దకల్ జనవరి 26 (జనంసాక్షి)విద్యార్థులకు మధ్యాహ్న భోజనంమెనూ సక్రమంగా పాటిస్తూ జిల్లాలోని ఎక్కడలేని విధంగా నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తూ ఉత్తమ సేవలం దిస్తున్నందుకు గాను, అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్నభోజన ఏజెన్సీకి గద్వాల్,అలంపూర్ నియోజక వర్గాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,విజయులు,జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్,జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి ద్వారా మధ్యాహ్న భోజన కార్మికురాలు గోవర్ధనమ్మ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. గ్రామసర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి,మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ రంగన్న,వార్డ్ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు వి నరేష్, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు అభినందనలు తెలియజేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో భారాసదే గెలుపు

ఆయనతో ప్రత్యేక ంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో గతం లో తరహాలోనే తిరిగి అన్ని చోట్ల బిఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పై రెండేళ్ల కాలంలో ప్రజలకు తీవ్రమైన వ్యతిరేకత ఉందనీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల విఫలమైన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నాయకులు కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగి పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని, ఎన్నికల్లో మాత్రం గట్టి అభ్యర్థులను బరిలో నిలుపుతా మన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ పురపాలక ఇన్చార్జ్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, మామిండ్ల అనిల్, 5, 16 వార్డుల అధ్యక్షులు శ్రీకాంత్ చారి బందెల నరేష్, బ్రాహ్మణపల్లి గణేష్ రెడ్డి యువకులు ఉన్నారు.

**భారాసలో యువకుల చేరిక..**

మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో తూప్రాన్ చెందిన యువకులు పెద్ద సంఖ్యలో సోమవారం భారాసలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో నాయకుడు బుక్క విజయ్ కుమార్ బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నాడు. 16 వ వార్డులో టికెట్ ఎవరికీ ఇస్తే వారిని గెలిపిస్తామని విజయకుమార్ యువకులు పేర్కొన్నారు.

## 100 మంది విద్యార్థునులకు షూ, సాక్స్‌ల అందజేత



**న్యాల్ కల్, జనవరి 26, (జనం సాక్షి) :** మండలంలోని డప్పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థునులకు షూ, సాక్స్ లను అందజేశారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్ పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థునులకు అందజేశారు. రెండు సంవత్సరాల వారింటి, నాణ్యతతో కూడిన షూ, సాక్స్ లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, శ్రేణులు, విద్యార్థునులు పాల్గొన్నారు.

## జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ



**లింగాల జనవరి 26 (జనం సాక్షి)**

లింగాల మండలంలో జనం సాక్షి 2026 దినపత్రిక క్యాలెండర్, ఎమ్మార్వో వెంకటేష్, ఎస్ఐ వెంకటేశ్వర్ల గౌడ్ ఆవిష్కరించారు. లింగాల మండలం జనం సాక్షి రిపోర్టర్ గుడి శ్రీనివాసులు, మండల నాయకులు జయంత్ రెడ్డి, బుచ్చయ్య, కోమటికుంట సర్పంచ్ విశ్వనాథం పాల్గొన్నారు.

## జనం సాక్షి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సర్పంచులు

**రాయికోడు, జనవరి 26,(జనం సాక్షి)**

జనం సాక్షి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఇటికేపల్లి సర్పంచ్ తమ్మలి రాజు, రైకోడ్ సర్పంచ్ రాధా తుకారం, నాగ్వారు సర్పంచ్ గురు దాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్ కృష్ణ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పండరి, జనం సాక్షి విలేకరి ఒగ్గు విట్టల్, నాయకులు ప్రవీణ్, రాజు, తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల తాగునీటి కోసం ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**- దాత సునీల్ నాల్గే, సర్పంచ్ వి.లక్ష్మీ ప్రవీణ్ రెడ్డి**




చిలప్ చేడ్,26జనవరి జనంసాక్షి : మండలంలోని బండపోతుగల్ గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకొని వీరన్నగారి లక్ష్మీ ప్రవీణ్ రెడ్డి సన్నిహితుడు దాత సునీల్ నాల్గే తండ్రి చంద్రకాంత్ బాలసాహెబ్ నాల్గే సహాయంతో విద్యార్థిని విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు గాను గ్రామ సర్పంచ్ వీరన్న గారి లక్ష్మీ ప్రవీణ్ రెడ్డి సూచనల మేరకు వారి సన్నిహితుడు దాతా సునీల్ విద్యార్థుల తాగునీటి కోసం ఆర్వో వాటర్ ప్లాంట్ 50 లీటర్స్ ఫర్ అవర్ ఉపయో గపడుతుం దని, అలాగే పాఠశాలకు హెచ్ పి ప్రింటర్ స్కానింగ్ జిరాక్స్ ప్రింటింగ్ కోసం రెండు పరికరాలని సుమారుగా రూ. 50 వేల విలువచేసే పరికరాలను స్కూల్ హెచ్ ఎం మేడమ్ కి అందించడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రవీణ్ రెడ్డి మల్టీపర్పస్ వర్కర్లకి ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫామ్ అందిర్చచడం జరిగింది. అలాగే గ్రామ పంచాయతీకి కరెంట్ కనెక్షన్ ఇచ్చి పెయింట్ వేసి డోర్స్ విండోస్ గేటు రిపేరు చేయించడం జరిగిందని గ్రామ సర్పంచ్ వి లక్ష్మీ ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాదాపురం గోపాల్ పంచాయతీ సెక్రెటరీ ఆనంద్ దాతలు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సోమక్కపేట పాఠశాలకు చౌటకూరి గోవర్ధన్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా మైక్ సెట్ అందజేత




చిలప్ చేడ్,26జనవరి జనంసాక్షి : మండల పరిధిలోని సోమక్కపేట గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చౌటకూరి గోవర్ధన్ రెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సుమారుగా రూ.23 వేల రూపాయలతో మైక్ సెట్ ను అందజేసిన చండూరు గ్రామానికి చెందిన దాత చౌటకూరి గోవర్ధన్ రెడ్డి సోమవారం నాడు సోమక్కపేట పాఠశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుర్గచలం, దాతలు చౌటకూరి గోవర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి బ్రదర్స్,ఎంఈఓ విట్టల్, విశ్వంబర స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పుల్లూరులో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

-గ్రామ ఇన్చార్జి బేక్కేసుల శ్రీకాంత్

మానవపాడు, జనవరి 26 (జనం సాక్షి)
ఏఐసిసి సెక్రటరీ,అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఎ.సంపత్ కుమార్ సహకారంతో, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్చార్జి బెక్కేసుల శ్రీకాంత్ అధ్యక్షతన పుల్లూరు గ్రామంలోని సోమవారం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో రేష్మా , తెలుగు మద్దమ్మ పేర్ల మీద వచ్చిన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి ముగ్గు వేయడం జరిగిందన్నారు. బేక్కేసుల శ్రీకాంత్ మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ మన కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇందిరమ్మ ఇండ్లు సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పుల్లూరు గ్రామ పంచాయతీ సెక్రటరీ ధనుంజయ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు రామాంజనేయులు, బోయ రంగడు,యం మహేష్ బోయ వెంకటేశ్వర్లు, కుమ్మరి రాజు,మున్నా బాష, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మరోసారి మొండిచేయి

**జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందునాయక్**

ఉప్పునుంతల జనంసాక్షి : నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ విషయంపై ప్రభుత్వం మరోసారి మొండిచేయి చూపిందని జర్నలిస్టు యూనియన్ (టియూడబ్ల్యూజే – ఎ 143) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందునాయక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణ జీవో నం.103ను స్వాగతిస్తున్నామని, కానీ నియోజకవర్గ స్థాయి జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం ఆందోళన కలిగిస్తోందని వారు అన్నారు. కొన్ని మండలంలో రెండు, మూడు సెంటర్లలో జర్నలిస్టులు పనిచేస్తుండగా కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో మండలానికి ఇద్దరు చొప్పున, పట్టణ ప్రాంతాల్లో డేట్లైన్?లు ఉన్న పత్రికలకు ఇద్దరు, ముగ్గురు జర్నలిస్టులు సేవలు అందిస్తున్నారని తెలిపారు.అయితే 252 జీఓలో మార్గదర్శకాలు గందరగోళంగా ఉండడంతో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులలో తీవ్ర గందరగోళం నెలకొన్నదని ఈ నేపథ్యంలో టియూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సాగిన ఆందోళనల అనంతరం సంబంధిత మంత్రి జర్నలిస్టు సంఘాలతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించిన తర్వాత సవరణ జీవో వచ్చిందని, అయిన కూడా నియోజకవర్గ స్థాయి జర్నలిస్టుల అక్రిడేషన్ విషయంపై ఎలాంటి నిర్ణయం లేకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోందని, ప్రభుత్వం ఈ వివాదంలో స్పష్టత ఇవ్వకపోతే టియూడబ్ల్యూజే మరో పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. గ్రామీణ, నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులను అక్రిడేషన్ నుంచి ఎందుకు దూరం పెడుతున్నారని వారు ప్రశ్నించారు ప్రభుత్వం వెంటనే స్పష్టమైన



ప్రకటన చేసి గందరగోళాన్ని నివారించి జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

# అసంఘటిత రంగ కార్మికుల అభివృద్ధికి తొలి ప్రాధాన్యత






**- ఎమ్మెల్యే జిఎంఆర్**

పటాన్చెరు జనవరి 26 (జనం సాక్షి)
హోటల్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షే మానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వారికి తగు ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యు లు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో తెలంగాణ హోటల్ కార్మికుల సంక్షేమ సంఘం పటాన్చెరు పటాన్చెరు నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక రంగం నేపథ్యం నుండి వచ్చిన తాను కార్మికుల కష్టాలు తెలుసునని అన్నారు. హోటల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అందరూ ఒక్కతాటిపై నిలిచి కార్మిక సంఘం ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో హోటల్ కార్మికులకు సైతం తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో చర్చించి కార్మికుల ప్రాథమిక హక్కు లైన ఈఎస్ఐ, పిఎఫ్ అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్, అసోసియేషన్ ప్రతినిధులు సంజీవ్, అమృత్, శేఖర్, నరసింహ, సునీల్, నరసింహులు, రవి, కోటేశ్వర రావు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

వెల్దండ జనవరి 26 (జనంసాక్షి) :
వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన వసంతపు వెంకటయ్య (55) విద్యుత్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వెల్దండ ఎస్ ఐ కురుమూర్తి తెలిపారు.

వెల్దండ ఏస్ ఐ కురుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం గత నెల 21 న వ్యవసాయ పొలంలో మరమ్మతుకు గురైన ట్రాన్స్ ఫార్మర్ వద్ద హెడ్ పీస్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదం తో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. వెంకటయ్య భార్య తిరుపతమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





**కలెక్టరేట్ లోఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 26 (జనం సాక్షి) సంగారెడ్డి కలెక్టరేట్‌లో మువ్వన్నెల జెండా రేపరెపలాడింది. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, పాండు, జిల్లా అధికారులు, విద్యార్థులు, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేటలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**



సదాశివపేట జనవరి 26(జనం సాక్షి) సదాశివపేటలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడల ఘనంగా జరిగాయి. గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు



లర్పించి జాతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సదాశివపేట పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని సీఐ వెంకటేష్, పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ శివాజీ, తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బాలరాజ్ జాతీయ జెండాను ఎగరవేసి రాజ్యాంగం విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**గీతంలో గణతంత్ర వేడుకలు**



**జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**పటాన్చెరువు జనవరి 26 (జనంసాక్షి)**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం గాంధీ కూడలిలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో



ఉత్సాహంగా, దేశభక్తి స్ఫూర్తితో జరుపుకున్నారు. వందేమాతరం ఇతివృత్తంగా, ఆత్మనిర్భర్ భారత్ చొరవతో అనుసంధానించిన ఈ వేడుకలు, సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్య విలువలు, స్వావలంబన పట్ల జాతి నిబద్ధతను ప్రతిబింబించాయి. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ నిర్మాణంలో విద్యా సంస్థల కీలక పాత్రను వివరిస్తూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు.

**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్**

పటాన్చెరు జనవరి 26(జనం సాక్షి) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ సహకారం..ప్రజల అండదండలతో పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి





ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం



మహిపాల్ రెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. జిహెచ్ఎంసి, మైత్రి మైదానం, ఎంపీడీవో, ఎమ్మార్వో, ముదిరాజ్ భవన్ తో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

**ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**



సంగారెడ్డి టౌన్ జనవరి 26 జనం సాక్షి కలెక్టరేట్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, పాండు, జిల్లా అధికారులు, విద్యార్థులు, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలి - నీలం మధు ముదిరాజ్**

పటాన్చెరువు జనవరి 26 (జనంసాక్షి) ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్కుల్ లోని ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాని ఆవిష్కరించారు. అనంతరం ఎస్సీ కాలనీ, అంగన్వాడి స్కూల్, హనుమాన్ టెంపుల్, దుర్గమ్మ టెంపుల్, ముదిరాజ్ భవన్, గొల్ల కురుమ సంఘం, జగ్జీవన్ యూత్, గవర్నమెంట్ హాస్పిటల్, చాకలి ఐలమ్మ విగ్రహం, లక్ష్మీ నగర్ కాలనీ, నవ క్రాంతి యూత్, గాంధీ విగ్రహం దగ్గర, మహిళా సంఘం, వెటర్నరీ హాస్పిటల్, హై స్కూల్ లలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

**తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర గ్రూప్ సి స,కార్యదర్శి ఆధ్వర్యంలో ఫైజాబాద్ పాలకవర్గానికి సన్మానం**



చిలప్ చేడ్,26జనవరి జనంసాక్షి : మండలంలోని ఫైజాబాద్ గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ తపాలా ఉద్యుగుల సంఘం తెలంగాణ రాష్ట్ర గ్రూప్ సీ సహాయక కార్యదర్శి అంతమొల్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఫైజాబాద్ పాలకవర్గానికి సన్మానం నిర్వహించారు. సర్పంచ్ రాములు,ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,కార్యదర్శి నాగరాజు,వార్డు సభ్యులు స్వప్న,సంతోష,శ్రీకాంత్,ఇందిరా,రాజు,ప్రసాద్,విజయ,చ ందర్,హరిలాల్,గ్రామస్తులు సంగాగౌడ్,ఎంపీ విట్టల్,అమరేందర్ రెడ్డి,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు**





కోహెడ జనవరి 26:( జనం సాక్షి ) మండల కేంద్రం తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో 74 వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఘనతంత్ర దినోత్సవము ను పురస్కరించుకొని అన్ని గ్రామాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్ లు అలాగే మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ చంద్రశేఖర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎం పి డి ఓ కృష్ణయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ నిమ్రా, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏ ఓ సతీష్, అలాగే ప్రాథమిక సహకార పరపతి సంఘం వద్ద సి ఈ ఓ ముంజ మల్లికార్జున్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా కార్యాలయాల అధికారులు, అలాగే పాఠశాల ల వద్ద ఆయా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, కుల సంఘాల వద్ద ఆయా కుల సంఘాల బాధ్యులు జాతీయ జెండాలు ఎగురవేసి జెండా పండుగ ను జరుపుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ల కోలాహలం తో జెండా పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల సర్పంచ్ లు, వివిధ కార్యాలయాల వద్ద ఆయా శాఖ ల అధికారులు పాల్గొని వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.



# నెల రోజుల్లో ప్రహరిని ప్రారంభికుందాం

సర్పంచ్ కేహెచ్ఆర్

శివ్వంపేట జనవరి 26 జనంసాక్షి : కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను నెల రోజుల్లో పూర్తిచేసి ఘనంగా ప్రారం భించుకుందామని స్థానిక సర్పంచ్ కల్లూరి హనుమంతరావు పేర్కొన్నారు. మండల పరిధి లోని ఎదుల్లాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రహరీ గోడ నిర్మాణానికి 10 లక్షలు మంజూరు కాగా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర బట్టచార్య, ఉప సర్పంచ్ మ్యాకల యాదిరెడ్డి, గ్రామ పంచాయతీ పాలకమండలి తో కలిసి సోమవారం నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎదుల్లాపూర్ గ్రామాని అన్నీ రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దుతానని, అభివృద్ధి



విషయంలో రాజీ పడకుండా, చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. నెలరోజుల నిర్మాణం పూర్తి కాగానే స్థానిక శాసన సభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి చేతులమీదుగా ప్రహరీని ఘనంగా ప్రారంభించుకుందామన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మ్యాకల యాదిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వంశీ, మాజీ సర్పంచ్ లు బొడ్డు పోచయ్య, కల్లూరి వెంకటేష్, కోరేల్లి సునందా రెడ్డి, ఐకేపీ వివఏ మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్ అనిత, అంగన్వాడీ కార్యకర్త లత, పంచాయతీ వార్డు సభ్యులు సాయిలు, పుల్లం నవ్య మహిపాల్ రెడ్డి, బాలకుంద జనార్దన్, సత్యకళ కృష్ణ, పద్మా ప్రభాకర్ రెడ్డి, పైనం నర్సింలు, సహదేవ్, నాయకులు మర్రి మహేందర్ రెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# నాగులకుంట పునర్జీవ పనులకు శంకుస్థాపన

ఈ క్రమంలో గుంట నీటిని శుద్ధి చేసి గుంటకు పునర్జీవనం ఇవ్వడానికి అమృత్ స్కీం 2.0 ద్వారా పనులు చేపట్టిన ఎమ్మెల్యే తెలిపారు. దీంతో కుంట పూర్తిగా స్వచ్ఛమైన నీటితో నిండటమే కాకుండా కొట్టడానికి శోభాయమానంగా మారనిందని మినీ ట్యాంక్ బండ్ లాగా కారు ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని నాణ్యవంతంగా చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గంధం రంజిత్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి. సురేందర్ గౌడ్ పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథాన్ని అందజేయడం అభినందనీయం




వెల్దుర్తి జనవరి 26 జనం సాక్షి

ఎస్వీఆర్ గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం వెన్నవరం వెంకట్ రెడ్డి గారి జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని గ్రామ పంచాయతీకి అందజేయడం జరిగింది. ఆయన సేవలను గ్రామ సర్పంచ్ దండం ఆదర్శ తో పాటు పలువురు గ్రామస్తులు ఆయన సేవలను కొనియాడారు గ్రామంలో వైకుంఠ రథం లేకపోవడంతో చుట్టుపక్కల గ్రామస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మునుముందు కూడా గ్రామానికి మరిన్ని సేవలు చేయాలని పలువురు ఆయనను కొనియాడారు.

# బోర్ పనులను ప్రారంభించిన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సదాశివపేట జనవరి 26(జనం సాక్షి)

సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో జనరల్ ఫండ్ ద్వారా లక్ష ఇరవై వేల రూపాయలతో బోర్ పనులను సోమవారం తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ కూడా నీటి సమస్య లేకుండా చూస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి సమస్యలు ఎదుర్కోకుండా చూడడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు ఎదుర్కోకుండా పట్టణంలోని ఏ వార్డులో నీటి సమస్య ఉందో గుర్తించి అక్కడక్కడ బోర్ బావిలు వేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ



డైరెక్టర్ చిరు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పిల్లోడు విశ్వనాథం, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అరుణ్ కుమార్, పట్లూరి నాగరాజ్ గౌడ్, రాయపాడు రమేష్, కాంగ్రెస్ నాయకులు శంకర్ గౌడ్, నరసింహులు గౌడ్, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల విజేతలకు నగదు బహుమతి అందజేత

రేవల్లి, జనవరి 26 (జనంసాక్షి)

ఏదుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విజేతలకు ఏదుల కాంగ్రెస్ పార్టీ నాయకులు పందెం సుఖేందర్‌రెడ్డి నగదు బహుమతి ప్రధానం చేశారు. మొదటి విజేత పదవ తరగతికి చెందిన జీవిత 145 మార్కులు 5000/-, రెండవ బహుమతి జడ్పిహెచ్ఎస్ చెన్నారం విద్యార్థిని ఎస్. శ్వేత 137 మార్కులు 3000/-, మూడవ బహుమతి దివ్య, లక్ష్మి 98 మార్కులు 2000/- అందజేశారు. చేతిరాత పోటీలలో మొదటి బహుమతి మమత 5000/-, లక్ష్మి 3000/-, జీవిత 2000/- నగదు ప్రోత్సాహకం అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పందెం సుఖేందర్ రెడ్డి కి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కప్ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచే మహత్తర పథకం అని సీఎం కప్ గ్రామీణ, పట్టణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసే గొప్ప వేదిక అని, ప్రతి గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదగడానికి ఇది ఒక బలమైన అవకాశంగా మారిందని అన్నారు. క్రీడలతో ఆరోగ్యం -- ఆరోగ్యంతో భవిష్యత్ సీఎం కప్ వల్ల యువత క్రీడల వైపు ఆకర్షితులవుతున్నారు. ఇది




మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తోందన్నారు. ప్రతిభకు గుర్తింపు, అవకాశాలకు ద్వారం గ్రామీణ ప్రాంతాల పిల్లలు కూడా పెద్ద వేదికలపై నిలబడే అవకాశం సీఎం కప్ కల్పిస్తోంది. విజేతలకు ప్రోత్సాహం, శిక్షణ, ఉద్యోగ అవకాశాల వైపు దారి చూపుతోంది. ఐక్యత, స్నేహం, రాష్ట్ర గర్వం సీఎం కప్ ద్వారా జిల్లా-- జిల్లాల మధ్య స్నేహం పెరుగుతోందని, క్రీడల ద్వారా రాష్ట్రానికి గర్వకారణమైన యువతను తయారు చేస్తుందని యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు.

# ఎంకే సంఘాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తాం

## సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేహెచ్ఆర్



శివ్వంపేట జనవరి 26 జనంసాక్షి :తెలంగాణ మున్నూరు కాపు సంఘాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హన్మంత్ రావు పేర్కొన్నారు. శివ్వంపేట మండలం ఎదుల్లాపూర్ గ్రామంలో సోమవారం ఆయన పర్యటించి, తన నివాసం మున్నూరుకాపు సంఘం కులస్తులతో సమావేశమై సంఘం బలోపేతం కోసం తీసుకో వాల్సిన అంశాల పై చర్చించారు. సమాజంలో సంఘం వెనుక బాటు తనం, కులస్తుల రాజకీయ, ఆర్థిక, సామాజిక జీవన విధానాలను అడిగి తెలుసు కున్నారు. అతర్వాత ఎం కే కుల బంధువులకు సంఘం యొక్క డైరీ, మేమేంటో లను శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కేహెచ్ఆర్ మాట్లాడుతూ ఎక్కడి కక్కడ సంఘాలను ఏర్పాటు చేసి, సభ్యులను రాజకీయంగా చైతన్య వంతం చేస్తామని, సామాజిక జీవన స్థితిగతుల యొక్క విషయాన్ని రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి వారితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. త్వరలోనే గ్రామ, మండల, జిల్లా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. అదేవిధంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో డిజిటల్ సభ్యత్వ నమోదు కూడా నిర్వహిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కల్లూరి సహదేవ్, పైనం నర్సింలు, కల్లూరి సత్యకల కృష్ణ, ఎం కే పత్రిక ప్రతినిధులు వజ్జ రాజు, సానే ఆనంద్ తదితరులు ఉన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ముఖ్య అతిథిగా - సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ జనవరి 26 ( జనంసాక్షి ) :

వెల్దండ మండల గౌడ సంఘం సమావేశం సోమవారం పివిఆర్ హోటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ మండల గౌడ సంఘం అధ్యక్షులు, మట్ట వెంకటయ్య గౌడ్ గౌడ సంఘం సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు అల్లాజీ గౌడ్, ఉపాధ్యక్షులు మట్ట మదన్ గౌడ్, గ్రామ అధ్యక్షులు మట్ట ఆంజనేయులు గౌడ్, కె. అంజయ్య గౌడ్, గౌని జంగయ్య గౌడ్, రౌతు మహేశ్వర్ గౌడ్, కొమ్మగోని రామచంద్రయ్య గౌడ్, సర్పంచ్ సత్తారీ ప్రసాద్ గౌడ్, మట్ట నాగయ్య గౌడ్, మట్ట సాయిబాబుగౌడ్, మట్ట శేఖర్ గౌడ్, మట్ట శ్రీనివాస్ గౌడ్, తిరుపతయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్, నరేష్ గౌడ్, మట్ట భారత్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రిపబ్లిక్ డే



**పేట జిల్లా పురోగతికి నడుంబిగిద్దాం**
**– జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్**

నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 26(జనం సాక్షి):నారాయణపేట జిల్లా పురోగతికి అందరం నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయ ణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనం గా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవు తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు.



**ఎస్పి కార్యాలయంలో..** నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 26(జనం సాక్షి):నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**బిజెపి కార్యాలయంలో..**



నారాయణపేట జనవరి 26(జనం సాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ బిజెపి పార్టీ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావు నామాజీ,కే.రతంగ్ పాండురెడ్డి మాట్లాడుతూ ప్రజలకు, అధికారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**మండల పోలీస్ కార్యాలయంలో**

**వెల్దండ జనవరి 26 (జనంసాక్షి) :**

భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది అని వెల్దండ ఎస్సై కురుమూర్తి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వెల్దండ పోలీస్ స్టేషన్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.





**జాతీయ జెండాను ఎగరవేసిన అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జి చంద్రయ్య**

మహమ్మదాబాద్,జనవరి 26 జనంసాక్షి :మండలంలోని గాధిర్యాల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి చంద్రయ్య గణతంత్ర దినోత్సవాలు కాలిని వాసులతో అంబేద్కర్ సంఘం సభ్యులతో ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేశారు. పాఠశాల హెడ్మాస్టర్ మహేశ్వర్ ఉపాధ్యాయుడు రాములు, వెంకటేష్, గోపాల్ రెడ్డి,జి పాండు,ఇ ఆంజనేయులు,జి అనంతయ్య,చిన్నయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి,బి కృష్ణయ్య,పంచాయతీ కార్యదర్శి హాజీ,గ్రామస్తులు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం**
**– సర్పంచు ఎన్ రాజేంద్రప్రసాద్**




మానవపాడు జనవరి 26 (జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రంలోని.. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శివశంకర్, సర్పంచ్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేంద్రప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో...** నాగర్ కర్నూల్ జనవరి



26 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి పతాకావిష్కరణ ఎగురవేశారు.









**వీపనగండ్ల మండలంలో...** వివిధ గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయం లో తహసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కే.రాణి, సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ,మహిళా మండలి సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు చిట్టెమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పార్వతమ్మ, వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్,పశు వైద్యశాలలో,మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**రాజాపూర్ మండల పరిధిలో** ని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో నూతన సర్పంచులు, వార్డు సభ్యులు కలిసి



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకన్నీ ఆవిష్కరణ చేశారు. అనంతరం పాఠశాలల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మండల కేంద్రంలో సీనియర్ సీటీజన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, వివిధ పార్టీల కార్యాలయల్లో, పాఠశాలల్లో, యువజన సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో నాయక తహశీల్దార్ భారతి జెండా ఆవిష్కరణ చేశారు. రాజాపూర్ సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, శేఖర్ గౌడ్, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

**ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

గద్వాల టౌన్ జనవరి 26 (జనంసాక్షి)
జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పలు కాలనీలలోనీ ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల నందు విద్యార్థులు పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు పెద్దలు పాల్గొని పాఠశాలల నందు జాతీయ జెండా ఎగరవేసి విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.






ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





మక్తల్, జనవరి 26 (జనంసాక్షి)
మక్తల్ మండల పరిధిలోని 39 గ్రామపంచాయతీలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రముఖుల వేషధారణలో నిర్వహించిన ప్రభాత్ బేరి ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి వాకిటి శ్రీహరి, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రమేష్, వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి జండా ఎగరవేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జెండాలు ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా పార్టీల నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

**కోహెడలో ఆదర్శ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**



కోహెడ జనవరి 26 (జనం సాక్షి): మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలి వద్ద దేశ భక్తి పాటలతో తో చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. అలాగే విద్యార్థుల వేషధారణ ప్రధానంగా ఆకట్టుకుంది. దేశభక్తి, జానపద, నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ అశోద శైలజ, కరస్పాండెంట్ అశోద అంజయ్య ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

**- మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా రమేష్ నాయక్**

ఊర్కొండ జనవరి 26, (జనం సాక్షి)



ఊరుకొండ మండల సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులుగా గుండ్లగుంటపల్లి సర్పంచి జర్పులవత్ రమేష్ నాయక్‌ను ఏకగ్రీవంగా సోమవారం మండలంలోని పలు గ్రామాల సర్పంచులు మండల కేంద్రంలో ఎన్నుకు న్నారు. అనంతరం మండల అధ్యక్షులుగా ఎన్నికైన రమేష్ నాయక్ ను సర్పంచులు హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉండగా 11 గ్రామపంచాయతీల సర్పంచులు మద్దతు తెలిపినట్టు రమేష్ నాయక్ తెలిపారు.

## జిల్లాలో 18 వార్డుల్లో సిపిఐ పోటీ

**- విజయ రాములు**




వనపర్తి బ్యూరో జనవరి 26 జనంసాక్షి

వనపర్తి జిల్లా నాలుగు మున్సిపాలిటీల 18 వార్డుల్లో పోటీ చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి అన్నారు. సోమవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో పృథ్వి నాదం అధ్యక్షతన జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం సిపిఐ పోరాడుతోందని అదే స్ఫూర్తితో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో వనపర్తి-5 అమరచింత-7 ఆత్మకూర్-4 పెబ్బేర్-2 మున్సిపాలిటీలో పోటీ చేస్తుందన్నారు. అమరచింత మూడో వార్డును గత ఎన్నికల్లో సిపిఐ గెలిచిందన్నారు. ఇప్పటికే అమరచింత ఆత్మకూర్ పెబ్బేర్ పట్టణ కమిటీల సమావేశాలు నిర్వహించామని, ఈరోజు వనపర్తి పట్టణ కమిటీ సమావేశం కూడా జరిగిందన్నారు. పట్టణ కమిటీల సమావేశాల్లో సిపిఐ ఓట్లు ఉన్న వార్డులన్నింటిలో పోటీచేయాలని నిర్ణయించామన్నారు. ఈ మేరకు 18 వార్డుల్లో సిపిఐ కి గణనీయ ఓట్లు ఉన్నాయని స్పష్టమైందన్నారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లోను రాష్ట్రంలో కాంగ్రెస్తో ఎన్నికల పొత్తు ఉందన్నారు. రాష్ట్ర పార్టీ కూడా స్థానిక కాంగ్రెస్ పార్టీతో పొత్తులపై చర్చించాలని స్పష్టం చేసిందన్నారు. దీని ఆధారంగా అమరచింత మున్సిపాలిటీలో గత ఎన్నికల్లో సిపిఐ ఒక వార్డును గెలిచిందని ఇప్పుడు మూడు వార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ నేతలను కోరామన్నారు. చర్చలు కొనసాగుతున్న అన్నారు. కాంగ్రెస్ పొత్తులో భాగంగా వనపర్తి-2, పెబ్బేర్ -1, ఆత్మకూర్-2 వార్డులను కాంగ్రెస్ పార్టీ కోరనుందన్నారు. పొత్తు కుదిరితే ఈ సీట్లకు పరిమితమై పోటీ చేస్తామని, లేదంటే తమకు ఓట్లున్న 18 వార్డుల్లో పోటీ చేసి పోరాడుతామన్నారు. పార్టీ విధానాలు జెండాను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, మహిళా నేతలు జయమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో రాజీవ్ చంద్ర మృతి

**- ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే,**

**మానవపాడు, జనవరి 26 (జనం సాక్షి) :**



జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని కొర్విపాడు గ్రామానికి చెందిన రాజు సుబ్బమ్మ దంపతుల కుమారుడు రాజీవ్ చంద్ర ఆదివారం పాము కాటు తో మరణించడం జరిగింది అని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. మొక్కజొన్న పొలానికి నీళ్లు కట్టడానికి వెళ్లి పాము కాటుకు గురై చనిపోయాడని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వపరంగా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా రాజీవ్ చంద్ర పాముకాటుతో మరణం తీరని లోటు అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కోరారు.

# వైభవంగా శివ మహా పడిపూజ

**శివ స్వాముల నామస్మరణతో మారుమోగిన జాజాపూర్ గ్రామం**

నారాయణపేట జనవరి 26 (జనం సాక్షి): నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలో నుండి శివ స్వాముల పడిపూజలు ఎంతో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి సోమవారం గ్రామంలోని పకీరప్ప కురువ సాయికుమార్ ఇంట్లో గురుస్వామి శివ శ్రీ డాక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మహా పడిపూజ కన్నుల పండుగగా కొనసాగింది. అంతకుముందు గురుస్వామి ఆధ్వర్యంలో శివలింగానికి భస్మాభిషేకం చందన అభిషేకం బిల్వాష్టక అర్చనలతోపాటు పాలా భిషేకంతో శివలింగానికి ప్రత్యేక పూజ ఎంతో అత్యం త వైభవంగా నిర్వహించారు.

ఈ పూజా కార్యక్రమాలను ఉదయం నుండి మధ్యాహ్నం వరకు శివ స్వాముల ఆధ్వ ర్యంలో భక్తి గీతాలను పాడుతూ అందరిని మంత్రము గ్ధలను చేశారు. అనంతరం గురుస్వామి శివశ్రీ డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ శివదీక్ష చేప ట్టడం పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు అంతేకాకుండా శివమాల ధరించిన శివ భక్తులు నియమ నిష్టలతో దీక్షను కొనసాగిస్తే ఆ పరమశివుడు మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉండాలని ఆయన ఆ పరమ శివునిక కొ లుస్తున్నారు అనంతరం పేట తుళ్ళి ఆడుతూ స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించారు. స్వామివారికి మంగళహారతి



అనంతరం శివ స్వాములతో పాటు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు చెన్నకేశవరెడ్డి నవీన్ కుమార్ గౌడ్ ఆలుగడ్డ రవి సురేష్ మహేష్ గౌడ్ ప్రశాంత్ కుమార్ లతోపాటు శివ స్వాములు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మన అభివృద్ధే మనకు శ్రీరామ రక్ష

**ప్రచార ఆర్భాటం,ప్రగల్భాలు తప్పా పనికి వచ్చే అభివృద్ధి ఎక్కడ**

**మున్సిపల్ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవటం ఖాయం**

**రేపు ఎన్నికల ఇంచార్జ్ స్వామి గౌడ్(మాజీ ఎమ్మెల్సీ)రాక**

**నేడు పట్టణములో బి.ఆర్.ఎస్ పార్టీ భారీ ర్యాలీ**

**మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**



**వనపర్తి బ్యూరో జనవరి 26 జనంసాక్షి**

మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టణ నాయకులకు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మన హయాములో కనివిని ఎరుగని రీతిలో ,పట్టణ అభివృద్ధి జరిగిందని 25నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఊసులేదు అభివృద్ధి లేక ఆర్థిక లావాదేవీలు లేక ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. అభివృద్ధి అనేది బి.ఆర్.ఎస్ కంటే ముందు బి.ఆర్.ఎస్ తర్వాత అనే విధంగా ప్రజల ఆలోచన ఉందని, ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీనీ ఆదరించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. దశాబ్దాల ప్రజల కల రోడ్ల విస్తరణ,జిల్లా కేంద్రం,పార్కుల సుందరీకరణ, చెరువుల దురస్తూతో పట్టణం చూడ ముచ్చటగా తయారు అయ్యిందని అన్నారు. హైదరాబాద్ తరహాలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్,టౌన్ హాల్,అంతర్గత రోడ్లు,మిషన్ భగీరథతో 24గంటల మంచినీరు,కంటి రెప్పపాటు కూడా లేని కరెంట్ కోత అన్ని మౌలిక వసతులు కల్పించుకొని పట్టణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దినామని మనం చేసిన అభివృద్ధి మనకు శ్రీరామ రక్షగా కాపాడుతుందని ధీమా వ్యక్తం చేశారు.మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుని ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.రేపు పట్టణములో భారీ ర్యాలీ,మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇంచార్జి స్వామి గౌడ్ మాజీ ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని,10.00గంటలకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని నిరంజన్ రెడ్డి అన్నారు. డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్‌కి పూలమాలలు సమర్పించి స్వామి గౌడ్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తారని, ఇట్టి ర్యాలీ రాజీవ్ చౌరస్తా,ఇందిరా పార్కు,కమాన్,గాంధీనగర్,యుకో బ్యాంక్,సంతబజారు, చందాపూర్ క్రాస్ రోడ్,రామాలయం, న్యూ బస్ స్టాండ్,పాలిటెక్నిక్,వివేకానంద చౌరస్తా,బసవన్న గడ్డ మీదుగా జిల్లా పార్టీ కార్యాలయంకు చేరుకుంటుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై సహకరించగలరు అని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.



## గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం



వెల్దండ జనవరి 26 (జనంసాక్షి) : గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కలకొండ మొగులయ్యను సోమవారం మండల కేంద్రంలో మాదిగల ఐక్యవేదిక సమక్షంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన గోపాలమిత్ర మొగులయ్యను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో గోపాల మిత్రులు జిల్లా అధ్యక్షులుగా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగల ఐక్యవేదిక నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొగులయ్య మరిన్ని ఉన్నత పదవులు అనుభవించి గోపాలమిత్రల సమస్యలపై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, ఐక్యవేదిక నాయకులు గుద్దేటి ప్రభాకర్, దూళ్ళ సామెల్, మంగళగిరి శ్రీను , తలారి జంగయ్య,బద్రి, జగదీశ్వర్, అశోక్, మంగల్ శెట్టి మల్లేష్ , కొమ్ము అంజయ్య, ఈదులపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిపై ఎమ్మెల్యే ఆరోపణలు అవాస్తవం

జడ్చర్ల, జనవరి 26 (జనంసాక్షి): మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డిపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన విమర్శలను బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గత పదేళ్లలో అభివృద్ధి జరగలేదని, కేవలం కబ్జాలే జరిగాయన్న ఎమ్మెల్యే ఆరోపణలు అవాస్తవమని, మాజీ మంత్రిపై ఎమ్మెల్యే విషం చిమ్మడం మానుకోవాలన్నారు. ఈ మేరకు సోమవారం బాదేపల్లి మార్కెట్ యార్డును సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు, 2014లోనే రూ. 2.75 కోట్లతో నిర్మించిన షెడ్ల శిలాఫలకాన్ని మీడియాకు చూపారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి మాట్లాడుతూ గంగాపురం కాటన్ మార్కెట్ కోసం స్థల సేకరణ చేసిన ఘనత లక్ష్మారెడ్డి దేనని, ఎమ్మెల్యే వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఏర్పడిన కాలనీల్లోనే నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని బిఆర్ఎస్ నాయకుడు రామ్మోహన్ ఆరోపించారు. కౌన్సిలర్లపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని, ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోవాలని సవాల్ విసిరారు.



దుందుభి వాగుపై చెక్ డ్యామ్‌లు, సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు లక్ష్మారెడ్డి కృషితోనే సాధ్య మయ్యాయని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య గుర్తు చేశారు. ఎమ్మెల్యే తగని రీతిలో మాట్లాడుతున్నారని, కొత్తగా గెలిచిన ఆయన అభివృద్ధిపై దృష్టి పెట్టాలి తప్ప, పాత పనులను లేవనెత్తి పబ్బం గడుపుకోవద్దని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**జాతీయ పతకాన్ని ఆవిష్కరణ చేసిన ఎంపీ సురేష్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి**

నాగలిగిద్ద జనవరి 26 (జనం సాక్షి)
నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ గల గాంధీ చౌక్ వద్ద జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ,తమ కుటుం బం స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న కుటుంబమని గుర్తు చేస్తూ, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శివరావు శెట్కార్ విగ్రహం వద్ద ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజీవ్ కూడలి వద్ద రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అప్పారావు శెట్కార్ విగ్రహం వద్ద మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**



శివ్వంపేట జనవరి 26 జనంసాక్షి: సర్వసత్తాక, సౌమ్యవాద, సార్వభౌమా, లౌకిక, గణతంత్ర రాజ్యాంగా భారతావని ఆవిష్కృతమైన రోజు అని సర్పంచ్ కల్లూరి హనుమంతరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. నడి గ్రామంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ కూడా జాతీయ జెండాను ఎగురవేశారు. హన్మంత్ రావు, హరికృష్ణలు విద్యార్థులకు పెన్నులు నోట్ బుక్స్ అందజేశారు. పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర భట్టచార్య, ప్రధానోపాధ్యాయులు వంశీ, ఉప సర్పంచ్ మ్యాకల యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ లు బొడ్డు పోచయ్య, కల్లూరి వెంకటేష్, కోరేల్లి సునందా రెడ్డి, ఐకేపీ విఓఏ మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్ అనిత, అంగన్వాడీ కార్యకర్త లత, పంచాయతీ వార్డు సభ్యులు సాయిలు, పుల్గం నవ్య మహిపాల్ రెడ్డి, బాలకుంద జనార్దన్, సత్యకళ కృష్ణ, పద్మా ప్రభాకర్ రెడ్డి, పైనం నర్సింలు, సహాదేవ్, నాయకులు ఎడ్ల జైపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, బాలకుందు లక్ష్మీ నారాయణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు**

కోహెడ జనవరి 26 (జనం సాక్షి)
మండల కేంద్రం తో పాటు మండలంలోని అన్ని గ్రామాల



లో ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఘనతంత్ర దినోత్సవము ను పురస్కరించుకొని అన్ని గ్రామాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు అలాగే మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చంద్రశేఖర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ కృష్ణయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ నిమ్రా, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏఓ సతీష్, అలాగే ప్రాథమిక సహకార పరపతి సంఘం వద్ద సిఈఓ ముంజ మల్లికార్జున్‌తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా కార్యాలయాల అధికారులు, అలాగే పాఠశాలల వద్ద ఆయా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, కుల సంఘాల వద్ద ఆయా కుల సంఘాల బాద్యులు జాతీయ జెండాలు ఎగురవేసి జెండా పండుగ ను జరుపుకున్నారు.

**మునిపల్లి మండలంలో గణతంత్ర వేడుకలు**



మునిపల్లి, జనవరి 26(జనం సాక్షి)
మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలోని పంచాయతీ కార్యాలయాల వద్ద గణతంత్ర దినోత్సవం



ఘనంగా నిర్వహించారు. మునిపల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ సౌందర్య నరేందర్



గౌడ్, చిన్న చెల్మెడ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ, బుదేరా పంచాయతీ ఆవరణలో సర్పంచ్ మల్లేశం, కంకోల్ గ్రామంలో సర్పంచ్ అబ్బెంద మమత నాగేష్, అల్లాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ నారాయణ యాదవ్, పెద్ద చల్మెడ పంచాయతీ ఆవరణలో రాధాబాయి జోషి , భూసారెడ్డిపల్లి పంచాయతీ ఆవరణలో సర్పంచ్ రేణుక వెంకట్ రాములు జెండాను ఆవిష్కరించారు. అల్లాపూర్ సర్పంచ్ నారాయణ యాదవ్ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పుస్తకాలను పంపిణీ చేశారు.

**వైభవంగా గణతంత్ర దినోత్సవ సంబురాలు**

శివ్వంపేట జనవరి 26 జనంసాక్షి : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన శివ్వంపేటలో తహసిల్దార్ కమలాద్రి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, వార్డెన్ యాదగిరి, ఎంఈఓ బుచ్చానాయక్, డాక్టర్ సాయిసౌమ్య, ఏవో లావణ్య, వెటర్నరీ డాక్టర్ సంధ్యారాణి, పిఎసిఎస్ సీఈవో మధు, సర్పంచ్ వెంకటేశ్వర్ లు జాతీయ జెండాలను ఎగురవేశారు.





**వాడ వాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**

జోగిపేట జనవరి 26 జనం సాక్షి: అందోల్ జోగిపేట పట్టణం తో పాటు అందోల్ మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మధుకర్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు బిజెపి కార్యాలయంలో బిజెపి అధ్యక్షులు టిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ పాండు మెజిస్ట్రేట్ కోర్టులో మెజిస్ట్రేట్ అసాదుల్లా షరీఫ్, ఏరియా హాస్పిటల్ లో సుప్రిండెంట్ డాక్టర్ సౌజన్య మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీందర్, మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామాల సర్పంచులు, చేనేత సహకార సంఘం లో చైర్మన్ వరకల అశోక్ ఆయా పాఠశాలల్లో కళాశాలలో జాతీయ జెండా ఎగురవేసి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

**ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**



రేవల్లి, జనవరి 26 (జనంసాక్షి)
గోపాలపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గాంధీ విగ్రహం ముందు, గ్రామ పంచాయితీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, గోపాలపేట మండల బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ బి. బాలరాజు, బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గుంద్రాతి రాజేష్ గౌడ్, ఎద్దుల గోపాలు, వడ్డే గోపాలు, మన్యం నాయక్, మతిన్, ఉపసర్పంచ్ శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ శివన్న, గ్రామ వార్డ్ మెంబర్స్ అఖిలపక్ష నాయకులు గ్రామ పెద్దలు ఆశ వర్కర్లు, యువత పాల్గొన్నారు.

**77వ గణతంత్ర దినోత్సవం**

శ్రీరంగాపూర్ జనవరి 26 జనం సాక్షి : శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ హిమ బిందు బస్టాండులో గాంధీ విగ్రహం దగ్గర యూత్ ప్రెసిడెంట్, అంబేద్కర్ చౌరస్తానందు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాజేష్, సింగిల్ విండో కార్యాలయంలో సీఈవో శివ, గ్రామపంచాయతీలో సర్పంచ్ ముంత మద్దిలేటి యాదవ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవి నారాయణ,తాసిల్దార్ కార్యాలయంలో రాజు, కళాశాలలో ప్రిన్సిపల్ మోజస్, కంబాలాపూర్ గ్రామంలో సర్పంచ్ పి విజయ్ కుమార్ రెడ్డి, సేరిపల్లె గ్రామంలో సర్పంచ్ ఎం వెంకటయ్య యాదవ్, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సురగౌని భారతి, నగరాల గ్రామ సర్పంచ్ మహాదేవ సాగర్, తాటిపాముల గ్రామ సర్పంచ్ ముంతా శిరీష, నాగసానిపల్లె సర్పంచ్ సుజాత, జానంపేట సర్పంచ్ రాముడు, 77 గణతంత్ర దినోత్సవం ఘనంగా జెండా ఆవిష్కరించారు.





**సిపిఐ ఆధ్వర్యంలో...**

సంగారెడ్డి, జనవరి 26 (జనం సాక్షి)
గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సదా శివపేట సిపిఐ కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరించారు. సీపీఐ నాయకులు తాజుద్దీన్ మాట్లాడుతూ. దేశానికి గణతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు పూర్తి అవుతున్న పేదలు ధనికుల మధ్య అంతరం రోజులు పెరిగిపోతుందన్నారు. సిపిఐ నాయకులు ఎండి షఫీ, అన్సోజా ,బుజ్జమ్మ ,వినోద, పూలమ్మ ,దేవి భాయి, ఆర్ లక్ష్మి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప, సాదికలి, ముస్తఫా ,యాకూబ్ అలీ పాల్గొన్నారు.

**ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు**



తూప్రాన్ జనవరి 26:(జనం సాక్షి):
గణతంత్ర దినోత్సవ వేడుకలు తూప్రాన్ మనోహర బాద్ మండలాల్లో ఘనంగా జరిగాయి. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జయచంద్ర రెడ్డి డిఎస్పి కార్యాల యం డిఎస్పి నరేందర్ గౌడ్ తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సతీష్ కుమార్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అమర్ సింగనాయక్ తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గణేష్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు.

**వెల్దుర్తి మండల వ్యాప్తంగా**



వెల్దుర్తి జనవరి 26 జనం సాక్షి
వెల్దుర్తి మండల వ్యాప్తంగా 176వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ పతాకావిష్కరణగా చేయగా పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజు అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమాదేవి మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ సీతారాం మరియు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని రేఖ పతాకావిష్కరణ చేశారు





## ప్రజలకు సేవలు అందించేందుకు

# అధికారులు పునరంకితం కావాలి



**మహబూబ్‌నగర్ అభివృద్ధి పథం**
**77వ గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రగతి సందేశం**



మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి 26 (జనం సాక్షి) గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాతల ఆశయాలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి పథంలో నిలపడమే లక్ష్యమని పేర్కొంటూ, వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.

ప్రజలకు సేవలు అందించేందుకు
**అధికారులు పునరంకితం కావాలి**
**- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**



గద్వాల నడిగడ్డ,జనవరి 26(జనం సాక్షి); శాసన, న్యాయ, కార్యనిర్వహక వ్యవస్థలతో ప్రజలకు సు పరిపాలన అందించేందుకు అధికారులందరూ పునరం కితులు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పరిష్కరించుకొని ఐడిఓసి ఆవరణలో అదనపు కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**భరతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మోడీ**
**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్**

సంగారెడ్డి, జనవరి 26 (జనం సాక్షి)
దేశాన్ని అన్ని రంగాల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి చేస్తుదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ పేర్కొన్నారు. ఘనతంత్ర దినోత్సవం పునస్కరించికొని అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ చౌరస్తాలో జాతీయ జెండాను రవీందర్ ఆవిష్కరించారు.



**ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**





చిలప్ చేడ్,26జనవరి జనంసాక్షి :
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం స్థానిక ఠాణలో అలాగే మండల కేంద్రమైనటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ సహదేవ్ త్రివర్ణ పతక జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రశాంత్ గ్రామ సర్పంచ్ అనిల్ ఎస్సై నర్సింలు డిప్యూటీ తాసిల్దార్ సింధుజ ఆర్ఐ సునీల్ ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**గీతా స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు**









తూప్రాన్ జనవరి 26 (జనం సాక్షి):
ప్రతి పౌరుడు దేశం పట్ల బాధ్యతతో నడుచుకోవాలని గీత స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు తెలిపారు. తూప్రాన్ గీతా స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను పాఠశాల కరస్పాండెంట్ పిన్నక రామాంజనేయులు తెలియజేస్తూ రాజ్యాంగం అవతరించిన ఈ సందర్భం చారిత్రకం...ప్రతి పౌరుడు దేశం పట్ల బాధ్యతతో నడుచుకోవాలన్నారు. విద్యార్థులు చదువుకుని దేశ నిర్మాణానికి అంకితం కావాలని సూచించారు. పాఠశాల చైర్ పర్సన్ పి ఉష,డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, కె.నారాయణ గుప్త, భరత్, మౌనిక, ప్రిన్సిపాల్ రజనీష్ గౌతమ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ ఆకర్షించాయి.

**ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు**

లింగాల జనవరి 26 (జనం సాక్షి)
లింగాల మండలంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం లో వెంకటేష్, ఎంపీడీవో కార్యాలయంలో చంద్రశేఖర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకటేశ్వర్లు, వివిధ రకాల



ఆఫీసులో సంబంధిత అధికారులు జెండా ఎగరవేశారు.

**ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**



చిన్నంబావి జనవరి 26 (జనం సాక్షి)
చిన్నంబావి మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నంబావి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, పలు ప్రభుత్వ కార్యాలయలలో, ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామాల లో సర్పంచులు మొదటిసారిగా జాతీయపతాన్ని ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులకు పలకలు, పెన్నులకు అందజేశారు. ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో**



మహబూబ్ నగర్ టౌన్ జనవరి 26(జనం సాక్షి):
మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ, దేశ సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని కాపాడేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఓబేదుల్లా కొత్వాల్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు వసంత, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, జీవన్ రెడ్డి, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, సీజే బెనహార్, గోపాల్ యాదవ్, ఐఎన్టీయుసి రాములు యాదవ్, ఫయాజ్, అజ్మత్ అలి, సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కోర్టులో ఘనంగా గణతంత్ర దినోత్సవం**

మహబూబ్ నగర్ టౌన్ జనవరి 26(జనం సాక్షి): జాతీయ జెండా ఎగరవేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత లీగల్ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత జిల్లా కోర్టు భవనంపై జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మహాత్మా గాంధీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో




జరిగినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..**



చారకొండ, జనవరి 26 (జనంసాక్షి)
మండలంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చారకొండ మండల కేంద్రంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ సెక్రటరీ గణేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**రాజ్యాంగ విలువలే పోలీస్ మార్గదర్శకం**
**- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



గద్వాల నడిగడ్డ,జనవరి 26(జనం సాక్షి);
గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలే పోలీస్ శాఖకు మార్గదర్శకమని, క్రమశిక్షణ, నిబద్ధతే పోలీస్ బలమని స్పష్టం చేశారు. పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముందుగా గౌరవ వందనం స్వీకరించి, అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన పోలీసు అధికారులకు అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పతక ఆవిష్కరణ గావించారు.

**పిఏసిఎస్ కార్యాలయంలో**
**జెండా ఆవిష్కరించిన విక్రమ్ సాయి**

వనపర్తి బ్యూరో జనవరి 26 జనంసాక్షి
77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నాగవరం లో పర్సన్ ఇంచార్జి విక్రమ్ సాయి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతులకు, స్వల్ప కాలిక దీర్ఘకాలిక రుణాలతో పాటు రైతుల పిల్లల విదేశి విద్య , గృహ నిర్మాణ కోసం, రుణాలను డిసిసిబి బ్యాంకు ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంఘం సీఈవో కే రవీందర్ ఆడిటర్లు మహబూబ్ అలీ,భిక్య నాయక్,రాజు నాయక్, స్టాప్ అసిస్టెంట్ విజయ్ మాజీ సర్పంచ్ సుధాకర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉమేష్ సిబ్బంది గోవిందు, రమాదేవి, రైతులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం రాజ్యాంగం ఉన్నతమైనది



**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 26 ( జనం సాక్షి) : భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 77 రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి కలెక్టరేట్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. మెదక్ నియోజక వర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎస్పీ డి. వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.అంతకుముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా పాలనాధికారి కలెక్టర్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.



మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 26 (జనం సాక్షి):
గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ మెదక్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ నగేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అత్యంత గొప్ప రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని ,ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలకు కట్టుబడి, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావంతో జీవిస్తూ, ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డి. ర్ .ఓ భుజంగ రావు, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఊరూరా రెపరెపలాడిన జాతీయ జెండా**



న్యాల్ కల్, జనవరి 26, (జనం సాక్షి) : మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు నినాదాలు చేస్తూ గణతంత్ర దినోత్సవాన్ని ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. గుణతంత్ర దినోత్సవం సందర్భంగా మూడు రంగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

కౌడిపల్లి జనవరి 26, (జనంసాక్షి)

మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మొదటగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కౌడిపల్లి గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్, జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద హెచ్ఎం జెండా ఎగురవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ అమరేందర్ రెడ్డి,చేతుల మీదుగా పథకావిష్కరణ చేశారు. అనంతరం జూనియర్ కళాశాల, అటవీశాఖ, పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ, నీటి పరుదల శాఖ, ఎంపీడీవో కార్యాలయం, స్త్రీ శక్తి మహిళ సంఘం కార్యాలయం, పాల శీతల కేంద్రం, వద్ద పథకావిష్కరణ చేసి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో కృష్ణ, ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పైతరలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కొల్చారం, జనవరి26(జనం సాక్షి):
మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పైతర గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్, కొల్చారం మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజరెడ్డి పైతర గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణలో సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి మాట్లాడారు. 77వ దినోత్సవ వేడుకలు భాగంగా సర్పంచ్ రవితేజ రెడ్డి, పైతర గ్రామ ఉపసర్పంచ్ సుధాకర్, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**తుక్కాపూర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**- విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసిన సర్పంచ్, ఉప సర్పంచ్**



కొల్చారం, జనవరి26 (జనం సాక్షి):
మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు జాతీయ పతకాన్ని ఎగరవేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, గ్రామ ఉపసర్పంచ్ ఆరె రవీందర్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ఉప సర్పంచ్ ఆరె రవీందర్ తన సొంత ఖర్చుతో బహుమతులను ఉపాధ్యాయులు, సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు వార్డ్ సభ్యులు, చంద్రకళ, గంగయ్య , సుధాకర్ మమత, నవీన్, గ్రామ యువకులు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఆరె రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్ కు దూరంగా ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఉద్దేశంతో ఆట పోటీలు నిర్వహించినట్లు ఉప సర్పంచ్ ఆరె రవీందర్ తెలిపారు.

ఇమంపూర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

తూప్రాన్ జనవరి 26 (జనం సాక్షి):

హిమం పూర్ గ్రామపంచాయతీ వద్ద గణతంత్ర





దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యదర్శి లావణ్య, సర్పంచ్ బక్క స్వరూప నవీన్ గౌడ్,.ఉప సర్పంచ్ . వార్డు మెంబర్ల తో కలిసి గాంధీ.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**కొల్చారంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**



మెదక్, జనవరి 26 (జనం సాక్షి): అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లేందుకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని ఆవిష్కరించిన సుదినం గణతంత్ర దినోత్సవం అని కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు.

**గణతంత్ర దినోత్సవ వేడుకలో ప్రోటోకాల్ ఉల్లంఘన**

**మల్గి గ్రామ అంగన్వాడి కేంద్రాల్లో జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు**



న్యాల్ కల్, జనవరి 26, (జనం సాక్షి) : ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఉత్తర్వుల మేరకు గణతంత్ర దినోత్సవ వేడుక రోజున అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించడం సర్వసాధారణం. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాల్సిన అధికారులకు బదులుగా అధికార పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు జెండాను ఆవిష్కరించి ప్రోటోకాల్ ను ఉల్లంఘించారు. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, మల్గి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలోని రెండు అంగన్వాడి కేంద్రాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించాల్సిన అంగన్వాడీ కార్యకర్తలు సుకుమారి, వసంతలకు బదులుగా వారి వారి స్థానంలో గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యుడుగా పోటీచేసి ఓటమి పాలైన ఓ నాయకుడు జాతీయ జెండాను ఆవిష్కరించడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. అంగన్వాడి అధికారుల తీరుపై పలువురు గ్రామస్తులు అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. ప్రోటోకాల్ ఉల్లంఘనపై "జనం సాక్షి" అంగన్వాడి మండల పర్యవేక్షకురాలు సద్గుణను వివరణ కోరగా.. ఈ ప్రోటోకాల్ ఉల్లంఘన తమ దృష్టికి వచ్చిందన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు

చిన్న శంకరంపేట్ జనవరి 26 (జనం సాక్షి)

శంకరంపేట్ మండ లంలోని ఆయా గ్రామాలలో నూతనంగా ఏర్పడ్డ గ్రామ సర్పంచ్‌లు, పాలక వర్గం గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో, గ్రామ పెద్దలు సమక్షంలో మొట్టమొదటిసారిగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలుమండలంలోని అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.





**గణతంత్ర వేళ .. బహుమతులు అందజేత**

పాపన్నపేట, జనవరి 26 (జనంసాక్షి) : స్వేచ్ఛ,జీవన సమానపు హక్కులు ఉన్నాయని పాపన్నపేట జడ్పీ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ వ్యాఖ్యనించారు. పాఠశాలలో గణతంత్ర వేడుకను ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. గణతంత్ర దినోత్సవ విశిష్టతను వారికీ వివరించారు. కబడ్డీ,ఖోఖో, వాలీబాల్,పరుగు పందెం,త్రో బాల్,అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్,ఉపాధ్యాయ బృందంతో కలిసి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు నర్సింలు, రవికాంత్, నాగరాజు,పద్మ, అన్నపూర్ణ ఉన్నారు.

**ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు**



మల్దకల్ జనవరి 26 (జనంసాక్షి) జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ ఝాన్సీ రాణి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శ్రీహరి జాతీయ జెండాను ఎగరవేశారు.

**ఘనంగా 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**ఉప్పునుంతల :** మండల కేంద్రమైన ఉప్పునుంతలతోపాటు వివిధ గ్రామాలలో 77 వ గణపతి దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉప్పునుంతల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అద్దంకి సునీత జాతీయ జెండాను ఆవిష్కరించారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వరుణ్ తేజ్ మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రమేష్ నాయక్ ఉప్పునుంతల గ్రామపంచాయతీలో సర్పంచ్ చింతగల శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మహనీయుల త్యాగాలను విద్యార్థి విద్యార్థినీలకు ప్రజలకు వివరించారు మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అంబేద్కర్ యువజన సంఘం ఆధారంలో జెండాను ఎగురవేశారు అదేవిధంగా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ ప్రభుత్వ పాఠశాలల్లో మువ్వన్నెల జెండా ఎగరవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజా ప్రతినిధులు విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.









# ప్రభుత్వానికి, ప్రజలకు జర్నలిస్టులే వారధి

## ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి రూ. 25 లక్షల నిధుల కేటాయింపు**

**జర్నలిస్ట్ కాలనీలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తికి హామీ**

జడ్చర్ల, జనవరి 26 (జనంసాక్షి): సమాజంలో జర్నలిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నారని, వారు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జడ్చర్ల జర్నలిస్ట్ కాలనీలో నిర్వహించిన ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిజం అనేది కేవలం వృత్తి మాత్రమే కాదని, అది ఒక సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం తన కుమారుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా జర్నలిజం విశిష్టతను వివరించిన సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టుల సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, జడ్చర్ల ప్రెస్ క్లబ్ సొంత భవన నిర్మాణం కోసం ముడా నిధుల నుండి రూ. 25 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్ట్ కాలనీలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయించి, లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తామన్నారు. నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి బిడ్డింగ్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. ఇచ్చిన మాట తప్పే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉపాధ్యక్షులు శేఖర్, కార్యదర్శి మల్లేష్, కోశాధికారి ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు శ్రీను, సంతోషి, సీనియర్ జర్నలిస్టులు శశిధర్ రెడ్డి, వెంకటయ్య, టి. శేఖర్, శ్రీధర్, నరేందర్, సురేందర్, జనంసాక్షి రిపోర్టర్ గోనెల నరేందర్, వెంకటేష్, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

## బిజెపి ఎన్నికల సన్నాహాక సమావేశం

చేర్యాల జనవరి 26 (జనంసాక్షి): చేర్యాల మున్సిపాలిటీలో బిజెపి పట్టణాధ్యక్షులు కర్క తిరుపతి రెడ్డి అధ్యక్షతన సోమవారం రోజు చేర్యాల పట్టణ కేంద్రంలో ఎన్నికల సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ గారు ముఖ్య అతిధిగా, మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి గా రాష్ట్ర పార్టీ నియమించిన డాక్టర్ రవి కుమార్ గౌడ్ విశిష్ట అతిధిగా హాజరై రాబోవు మున్సిపాలిటీ ఎన్నికలలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజానికి పెద్ద చెరువు సుందరికరణ గాని, జలశక్తి మిషన్ క్రింద నిర్మాణం అవుతున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లు గాని, సీసీ రోడ్ల నిర్మాణం, మురుగు కాలువల నిర్మాణం కోసం వచ్చిన నిధులు మొత్తం కేంద్ర ప్రభుత్వనివేనని అన్నారు. రాబోవు ఎన్నికలలో అత్యదిక వార్డులలో బిజెపి అభ్యర్ధులను గెలిపించి మున్సిపాలిటీ పీఠం బిజెపి



కి పట్టం కట్టే అవకాశం ప్రజలు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు తోకల ఉమారాణి, బాగాలా నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, రాష్ట్ర నాయకులు శశిధర్ రెడ్డి, బూరుగు సురేష్ గౌడ్, రాందాస్, సిద్దులు, తడక లక్ష్మణ్, ఉప్పల నాగరాజు, పెద్ది తిరుపతి రెడ్డి, సత్యవర్ధన్, శ్రీనివాస్, చంద్రమౌళి తో పాటు నాయకులు, కార్యకర్తలు అనేక మంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలుఅభినందనీయం

మల్దకల్ జనవరి 26 (జనంసాక్షి) మండల కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గత డిసెంబర్‌లో మల్దకల్ లో జరిగిన తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులకు చేసిన సేవలు వెలకట్టలేనివి మరువలేనివి అని వక్తలు



కొనియాడారు. సోమవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రశంసా పత్రం ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి వస్తూ ఉంటారని కొద్దిమందిని పోలీసులు ఉన్నప్పటికీ వారి సేవలు భక్తులకు సరిపడక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూలైన్ పాటించేటట్లు త్రాగునీరు అందించడం వృద్ధులకు ప్రత్యేక దర్శనం చేయిం చడం రద్దీ ఎక్కువ ఉన్నచోట నియంత్రించడం తప్పిపోయిన చిన్నపిల్లలను తల్లిదండ్రుల దగ్గరికి పోలీసు వారి సహాయంతో చేర్చడం మొదలగు అద్భుతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు కనుక వారి సేవలు వెలకట్టలేనివి అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి సత్యచంద్రారెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో వారం రోజులపాటు దేవుని సేవకు పాత్రులు కావడం వారి అదృష్టంగా భావించాలని వారికి ఇది క్రమశిక్షణ ఏకాగ్రతను పెంపొందిస్తుంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి,ప్రిన్సిపాల్ జి కృష్ణ విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు దేవాలయ కమిటీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ ప్రముఖులు పెద్దపల్లి సీతారామ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజనేయులు గౌడ్, భాగ్యలక్ష్మి,ఆలయ చంద్రశేఖరరావు శ్రీనివాసులు,ఆరిగిద్ద రాముడు, పల్లమహేష్, అధ్యాపక సిబ్బంది నరసింహులు,గోవర్ధన శెట్టి, సుధాకర్,మాధురి,నిరవేణి రంగస్వామి ఇఫ్థికార్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## జోరుగా ఇందిరమ్మ చీరల పంపిణీ

మక్తల్, జనవరి 26 (జనంసాక్షి) నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ మున్సిపాలిటీలో ఇందిరమ్మ చీరల పంపిణీ జోరుగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా 16 వార్డులకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులకు కమిషనర్ శ్రీరాములుతో పాటు అధికారులు, మహిళా సంఘాల సిబ్బంది, మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గతంలో బతుకమ్మ చీరల పేరిట నాసిరకమైన చీరలు పంపిణీ చేశారని, వాటిని పంటలు కాపాడుకునేందుకు రైతులు ఉపయోగించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి మహిళలకు అత్యంత నాణ్యమైన చీరలు అందించాలనే సంకల్పంతో ఇందిరమ్మ చీరలను పూర్తి నాణ్యతతో అందిస్తున్నారని తెలిపారు. మహిళా సంఘాలకు అన్ని రకాల రాయితీలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ముప్పిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ బహుమానం**

తూప్రాన్ జనవరి 26 (జనం సాక్షి):

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అవసరం నిమిత్తం మైక్ సెట్ ఉండడంతో విషయం తెలుసుకున్న మాజీ ఉప సర్పంచి సాదు సత్యనారాయణ ప్రస్తుత వార్డు సభ్యుడు సాదు సత్యనారాయణ వారికి బహుమతిగా అందజేశారు. సర్పంచి కందల రాజనర్సింహ,మాజీ సర్పంచి ప్రభావతి పెంటయ్య,ఉప సర్పంచి రామ్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు నాగిరెడ్డి పాలకవర్గ సబ్యులు విద్యార్థులు గ్రామస్థులు నర్సింలు సాదు సాయి బాబా,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



**నూతన సంవత్సర క్యాలెండరు విద్యార్థులకు బహుకరణ**

కోహెడ జనవరి 26 (జనం సాక్షి): విద్యార్థుల ఫోటోలతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్ లను విద్యార్థులకు బహుకరించారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గుండారెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు మోర గణేష్ తన సొంత ఖర్చులతో పాఠశాలలోని విద్యార్థులందరికీ వారి ఫోటోతో కూడిన క్యాలెండర్లను ముద్రించి అందజేశారు. గ్రామ సర్పంచ్ బాబు,మాజి ప్రజాప్రతినిదులు ,వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఏఏపీసీ చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**చేర్యాల తహసీల్దార్ కార్యాలయంలో**

చేర్యాల జనవరి 26 (జనంసాక్షి) : చేర్యాల ఎంఆర్వో ఆఫీసులో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంఆర్వో దిలీప్



నాయక్ ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. సిఐ బానోత్ రమేష్ నాయక్,ఎస్ఐ వేముల నవీన్ కుమార్,మాజీ ఎంఎల్ సీ నాగపూరి రాజలిగం, ఆర్ఐ రాజేందర్ రెడ్డి, చేర్యాల తాజా మాజీ ప్రతినిధులు,పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సంగారెడ్డి కార్యాలయంలో** గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు



అంజయ్య గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వసుంధర పాల్గొన్నారు.

**మాంటిస్సోరి పాఠశాలలో**

**- జెండాను ఆవిష్కరించిన డైరెక్టర్ కేఎన్ వి రవి ప్రకాష్**



మానవపాడు, జనవరి 26 (జనం సాక్షి) అలంపూర్ పట్టణంలోని, మాంటిస్సోరి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కె.యన్.వి. రవి ప్రకాశ్, జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీ-విద్యార్థులు ఇంగ్లీషు, హిందీ, తెలుగుభాషల్లో చేసిన ఉపన్యాసాలు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను చక్కగా వివరించాయి.

ఉత్సాహంగా గణతంత్ర ఉత్సవం

పాపన్నపేట,జనవరి 26 (జనంసాక్షి) : పాపన్నపేట మండల వ్యాప్తంగా గణతంత్ర ఉత్సవం ఉత్సహంగా సాగింది. పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,తహసీల్దార్ కార్యాలయం వద్ద సతీష్ కుమార్,ఎంపీడీవో కార్యాలయం వద్ద విష్ణువర్ధన్,వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో శ్రీనివాస రాజు, మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ప్రతాప్ రెడ్డి,ఠాణా లో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం వద్ద ఈవో చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేసి,గీతాన్ని ఆలపించారు.

